

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 18 ఫిబ్రవరి 2024




# గుంటూరులో డయేరియా ప్రబలుతుంటే ప్రభుత్వాన్ని నిర్లక్ష్యం కమ్మేసింది



* ముగ్గురు మృతి చెందినా తాగునీటి సరఫరా లోపాలను సరిదిద్దేవారే లేరు
*రూ.1400 కోట్ల వార్షిక బడ్జెట్ ఉన్న గుంటూరు కార్పొరేషన్లో రక్షిత నీటి సరఫరా కూడా చేయలేకపోతున్నారు
* రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం స్పందించాలి
* బాధ్యత తీసుకొని సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి
* ఇంటింటి సర్వే నిర్వహించి, అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి
* గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో అతిసార వ్యాధి బాధితులను పరామర్శించిన శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: 'గత వారం రోజులుగా గుంటూరు నగరంలో ప్రజలు అతిసార వ్యాధి బారినపడి.. సుమారు 200 మందికిపైగా ఆస్పత్రి పాలైతే వైసీపీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమీ లేవు. ఈ ఒక్క రోజే 15 మంది వరకు బాధితులు వచ్చినట్లు వైద్యులు, సిబ్బంది చెబుతున్నా.. ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు సరైన స్పందన లేదు. ప్రజలు ఆపదలో ఉన్నపుడు రాజకీయాలకు అతీతంగా పాలక వర్గం వేగంగా స్పందించాలి. యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం దీనిపై పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకోవాలి' అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. గుంటూరు నగరంలో గత కొద్దిరోజులుగా కలుషిత నీరు తాగడం వల్ల వివిధ ప్రాంతాల్లోని ప్రజలు అతిసార వ్యాధి బారిన పడి వాంతులు, విరేచనాలతో వరుసగా గుంటూరు సర్వజన ఆస్పత్రిలో చేరుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న శ్రీ మనోహర్ గారు సమస్య తీవ్రం కావడటంతోపాటు, మరణాలు నమోదు అవుతుండటంతో శనివారం గుంటూరు సర్వజన ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. బాధితులతో, వారి కుటుంబ సభ్యులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. అందుతున్న వైద్యం గురించి ఆస్పత్రి వైద్యులు, సిబ్బందితో మాట్లాడి బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుల ఆరోగ్యం గురించి వాకబు చేశారు. జాగ్రత్తగా ఉండాలని తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వద్ద విలేకరులతో శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "రూ.1400 కోట్ల బడ్జెట్ ఉన్న గుంటూరు నగరపాలక సంస్థ నీటి సరఫరా విషయలో ఎక్కడ లోపాలున్నాయో ఇప్పటి వరకు గుర్తించలేదు. బాధితులు రోజురోజుకూ పెరుగుతున్నారు. ప్రభుత్వం నుంచి తూతూమంత్రపు స్పందన తప్ప, సమస్యను పరిష్కరించేలా ప్రయత్నం జరగకపోవడం విచారకరం. వెంటనే ప్రభుత్వం స్పందించి గుంటూరు నగరంలో ఇంటింటి సర్వే చేపట్టాల్సిన అవసరం ఉంది. మిగిలిన వారికి తగిన వైద్యం అందించాలి. ఆస్పత్రికి రాకుండా ఇళ్ల వద్దనే చికిత్స తీసుకుంటున్న వారి కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను వెంటనే ఏర్పాటు చేయాలి. అసలు తాగునీటి సరఫరా విషయంలో ఏం జరిగిందో విచారణ చేపట్టాలి. కలుషిత నీటి వల్ల అతిసారం బారిన పడి ముగ్గురు మృతి చెందడం చిన్న విషయం కాదు. గుంటూరు నగరపాలక సంస్థ అధికారులు విషయాన్ని సీరియస్ గా తీసుకోవాలి. మురికివాడల్లోనే ఎక్కువగా బాధితులు కనిపిస్తున్నారు. ఆ వాడలకు వెళ్లే తాగునీటి సరఫరాను పరీక్షలకు పంపాలి. ఏమైనా లోపాలుంటే వెంటనే సరిచేయాలి.

* ఘటనపై విచారణ చేయించాలి



నగరపాలక సంస్థ అధికారులు యంత్రాంగాన్ని వేగంగా పని చేయించేలా చూసి, తాగునీటి సరఫరాలోని లోపాలను వెంటనే అరికట్టాలి. గుంటూరు లాంటి పెద్ద నగరంలో సుమారు 15 లక్షల మందికి పైగా ఉండే నగరంలో జరుగుతున్న మంచి నీటి సరఫరాలో ఎన్నో లోపాలున్నట్లు ప్రాథమికంగా తేలింది. నీటిని కనీసం ఫిల్టరైజేషన్ చేయకుండానే సరఫరా చేస్తున్నారు.... శుద్ధి చేసే బెడ్ల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందనే సమాచారం వచ్చింది. దీనిపై వెంటనే దృష్టి సారించాలి. నీటిని శుద్ధి చేసే వ్యవస్థపై దృష్టి సారిస్తే లోపం ఏమిటనేది పూర్తిగా తెలుస్తుంది. బాధితులకు జనసేన పార్టీ తరఫున అండగా నిలుస్తాం. బాధితులకు తగిన ఆహార పదార్థాలు, మందులు, హెల్త్ డ్రింక్స్ ను పార్టీ తరఫున సరఫరా చేసే బాధ్యతను తీసుకుంటాం. అలాగే ప్రభుత్వం తరఫున కూడా బాధితులకు తగిన ఆర్థిక సాయం అందించాలి. అలాగే వారి ఆరోగ్యం మెరుగుదల కోసం వెంటనే తగిన చర్యలు చేపట్టాలి. విషయాన్ని చిన్నదిగా చూపాలనే దృష్టిని పక్కన పెట్టి, సమస్యను యుద్ధ ప్రాతిపాదికన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ డిమాండు చేస్తోంది. ఇంతమంది బాధితులుగా మారడానికి కారణమైన పరిస్థితులపై విచారణ చేపట్టాలి. ముగ్గురు మృతి చెందిన అంశాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలి. మృతుల కుటుంబాలకు తగిన ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నాం'' అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ గాదె వెంకటేశ్వరరావు, గుంటూరు నగర అధ్యక్షులు శ్రీ నేరెళ్ల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు



శతఘ్ని న్యూస్: వాతావరణ పరిశోధనకు దోహదపడే అధునాతన ఉపగ్రహాన్ని విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రయోగించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నానని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చంద్రయాన్ –3తో చంద్రుడి దక్షిణ ధృవంపై విజయవంతంగా ల్యాండర్ ను, సూర్యుడిపై అధ్యయనం కోసం ఆదిత్య ఎల్–1 ఉపగ్రహాలను సంధించి విజయం సాధించిన పరంపరలో ఈ విజయం భారతదేశానికి మరో గర్వకారణంగా భావిస్తున్నాను. ఇన్శాట్–3 డి.ఎస్. గా నామకరణం చేసి విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో శాస్త్రవేత్తలు.. మరెన్నో ఘన విజయాలు సాధించాలని నా పక్షాన, జనసేన శ్రేణుల పక్షాన మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అంతరిక్ష యవనికపై భారత జైత్ర యాత్ర కొనసాగాలని ఆకాంక్షిస్తున్నానని జనసేనాని తెలిపారు.

## బొలిశెట్టి సమక్షంలో జనసేనలో చేరికలు



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం పట్టణ ఉపాధ్యక్షులు దళిత నాయకులు చాపల రమేష్, యాగర్లపల్లి ఎజ్జల రమేష్, పింకీ పవన్ శ్రీను ఆధ్వర్యంలో జనసేన పార్టీ చేసే సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై తాడేపల్లిగూడెం నుంచి సుమారు 35 మంది తాడేపల్లిగూడెం జనసేన పార్టీ ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన విజయ యాత్ర – ఏపి నీడ్స్ పవన్ కళ్యాణ్ 60వ రోజు

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, 60 వ రోజు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారంలో భాగంగా శనివారం శ్రీకాళహస్తి పట్టణం, బహదూర్ పేటలో నాయకులు నక్కా ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించిన నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా. పెద్ద ఎత్తున వినుతకి జనసైనికులు పూలవర్షంతో స్వాగతం పలికారు. పట్టణంలో ప్రచారం నిర్వహించి రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. రాష్ట్ర ప్రజల కోసం పోరాడుతున్న జనసేన పార్టీని, పవన్ కళ్యాణ్ ని ఆదరించాలని, నియోజకవర్గంలో శ్రీమతి వినుత కోటాని ఆశీర్వదించి, గాజు గ్లాసు గుర్తుకి ఓటు వెయ్యాలని ప్రజలను కోరడం జరిగింది. మార్పు కోసం జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది. పలు సమస్యలు వినుత దృష్టికి ప్రజలు తెలిపారు, ముఖ్యంగా రాత్రి వేళల్లో మద్యం బాబులు, గంజాయి మత్తులో మహిళలు ప్రజలను ఇబ్బందులు పెడుతున్నట్టు తెలిపారు. డ్రైనేజ్ కాలువల సమస్య, స్ట్రీట్ లైట్లు సమస్యలు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఇంఛార్జి తోట గణేష్, నాయకులు నక్కా ప్రసాద్, అఖిల్ సాయి, సుబ్బు, మునీంద్రా, ఉపాధ్యక్షులు రవి కుమార్ రెడ్డి, జ్యోతి రామ్, ప్రధాన కార్యదర్శులు పేట చిరంజీవి, కావలి శివకుమార్, కవిత, లక్ష్మి, రాజ్య లక్ష్మి, దండి రాఘవయ్య, పేట చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం








## వరికూటి నాగరాజు ఆధ్వర్యంలో జనసేన జెండా ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు ఆదేశాల మేరకు పామూరు మండల అధ్యక్షులు ఏడుకొండల సహకారంతో పామూరులోని వడ్డె పాలెం కాలనీలో రాయుడు మల్లికార్జున ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ఆమంచి రాజేంద్ర రాయిని రమేష్, చిట్టెం ప్రసాద్, రాంబాబు, జిల్లా నాయకులు, కనిగిరి నియోజకవర్గం మండల అధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ నాయకులు, జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు జనసైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## కనిగిరిలో జనసేన బలోపేతం దిశగా వరికూటి



శతఘ్ని న్యూస్:కనిగిరి, జనసేన పార్టీ కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు ఆదేశాల మేరకు జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మాదాసు రమేష్ సారథ్యంలో వెలిగండ్ల మండలం అధ్యక్షుడు తాతపూడి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వెలిగండ్ల మండలంలోని వెలిగండ్ల, నాగిరెడ్డి పల్లి జనసేన కార్యకర్తలని కలసి పార్టీ బలోపేతం గురించి చర్చించి తగుసూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, హరినాథ్, సురేష్, ఆంజనేయులు, దాసరి అయ్యప్ప, సాయి కిషోర్ మరియు జనసేన కార్యకర్తలు జనసైనికులు పాల్గొన్నారు.


## ఘనంగా శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం



శతఘ్ని న్యూస్: పిఠాపురం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో, జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేశ్ చేతులపై ప్రారంభోత్సవం చేయబడి జ్యోతుల శ్రీనివాసు జనసేన నాయకులు పిఠాపురం నియోజకవర్గము వారు ఏర్పాటుచేస్తున్నా శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం నందు ప్రతి శనివారం పిఠాపురం పశువుల సంత వద్ద రైతులకు అన్నపానీయసదుపాయమును కల్పించుచున్నారు. శనివారం 44వ వారం కూడా 830 మంది రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ హాస్పటల్ కి వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి అన్నపానీయం సదుపాయమును కల్పించారు. ఈ కార్యక్రమంలో సాయిప్రియ సేవాసమితి కార్యదర్శి మేకల కృష్ణ, పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లం కిషోర్, దుర్గాడ గ్రామానికి చెందిన జ్యోతుల నాని, విప్పర్తి శ్రీను, విప్పర్తి కృపాకర్ తదితరులు ఆహరపానీయ వడ్డనలో తమ సేవలను అందిస్తున్న శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయసదుపాయ కేంద్రమునకు శ్రమశక్తి ద్వారా రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, పేషెంట్ లకు ప్రత్యేకమైన సేవలు అందిస్తున్నారు, సాయిప్రియ సేవాసమితికి పరోక్షంగా సేవలందిస్తున్నారని వారిని సెల్ ఫోన్ ద్వారా ప్రత్యేకమైన ధన్యవాదాలను తెలియజేయుచున్నానని ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు తెలియజేశారు.

## టిడిపి సీనియర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన బొంతు

శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు ముదునూరి ప్రసాద్ రాజు, పెనుమత్స రాజబాబు మరియు ముదునూరి రంగరాజులను రాజోలు జనసేన నాయకులు రాజేశ్వరరావు బొంతు మర్యాదపూర్వంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లిపుడి సత్తిబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రసాద్, వీరా వెంకట్, పోలిశెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.





శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV

ఆదివారం, 18 ఫిబ్రవరి 2024







జనసేన

# ఆహ్వానం

## కావలి నియోజకవర్గం

## జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవము

తేది : 18-02-2024　　ఉదయం : 11:00 గం.లకు

స్థలం : సంగం, తుమ్మలపెంట రోడ్ లో ఉన్న పెట్రోల్ బంక్ దగ్గర.

జనసేనపార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న

అతిరథమహారథులు



### ముఖ్య అతిథులు

**ఆరం యూసఫ్ ఖాన్**
పోలిట్బ్యూరో సభ్యులు

**వేములపాటి అజయ్ కుమార్**
జాతియ మీడియా అధికార ప్రతినిధి
హేడ్ - కాన్ఫ్లిక్ట్ మేనేజ్మెంట్

**చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి**
నెల్లూరు జిల్లా అధ్యక్షుడు

**షేక్ జానీ మాస్టర్**
రాష్ట్ర ప్రచార కమిటీ
వైస్ ప్రెసిడెంట్

### గౌరవ అతిథులు

**బోలిశెట్టి శ్రీనివాస్**
తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంఛార్జీ

**సుంకర శ్రీనివాసులు**
కడప నియోజకవర్గ ఇంఛార్జీ

**నలిశెట్టి శ్రీధర్**
ఆత్మకూరు నియోజకవర్గ ఇంఛార్జీ

**ఉయ్యాల ప్రవీణ్**
సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంఛార్జీ

**కిరణ్ రాయల్**
తిరుపతి నియోజకవర్గ ఇంఛార్జీ

**వినుత కోట**
శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంఛార్జీ

**గరికపాటి వెంకట్**
దర్శి నియోజకవర్గ ఇంఛార్జీ

**శ్రీనివాస రెడ్డి**
కోవూరు నియోజకవర్గ ఇంఛార్జీ

---

**బోబ్బేపల్లి సురేష్**
సర్వేపల్లి నియోజకవర్గ కేర్ టేకర్

**గూడూరు వెంకటేశ్వర్లు**
గుడూరు నియోజకవర్గ సమన్వయకర్త

**కాశీరావు**
ఉదయగిరి నియోజకవర్గ కేర్ టేకర్

**చదలవాడ రాజేష్**
లీగల్ సెల్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు

**తాతంశెట్టి నాగేంద్ర**
జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి

**షేక్ నాయబ్ కమాల్**
జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి

**ప్రియా సౌజన్య**
జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి

**ఆకిపాటి సుభాషిణీ**
జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి

**సయ్యద్ ముఖరం చాంద్**
జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి

**ముక్కా శ్రీనివాస్**
జనసేన పార్టీ నాయకులు విజయనగరం

**సి. సుందర రామిరెడ్డి**
జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి

**గునుకుల కిషోర్**
జిల్లా ప్రధాన కార్యదర్శి

**రాయపాటి అరుణ**
జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి

**పి. కీర్తన**
జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి

**కారంపూడి క్రిష్ణ రెడ్డి**
జిల్లా అధికార ప్రతినిధి

**జి. నాగరత్నం యాదవ్**
జనసేన పార్టీ వీర మహిళ విభాగం

**ఈగి సురేష్**
చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు

**ఏటూరి రవి కుమార్**
చిరంజీవి యువత జిల్లా ఉపాధ్యక్షులు

**పావుజన్ని చంద్రశేఖర్ రెడ్డి**
అఖిల భారత చిరంజీవి యువత వైస్ ప్రెసిడెంట్

**గుడి హరి కుమార్ రెడ్డి**
పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు

**శ్రీపతి రాము**
జనసేన జిల్లా నాయకులు

**పి. టోనీ బాబు**
పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు

**షేక్ రియాజ్**
ప్రకాశం జిల్లా అధ్యక్షులు

**కోట్టే వెంకటేశ్వర్లు**
రాష్ట్ర కో-ఆర్డినేటర్ కమిటీ కార్యదర్శి

### జనసేన పార్టీ తెలంగాణ

**రామక్రిష్ణ మిరియాల**
ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి

**సురేష్ రెడ్డి**
తెలంగాణ యూత్ ప్రెసిడెంట్

**డాక్టర్ మాధవ్ రెడ్డి**
శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంఛార్జీ

**గోకుల రవీంద్ర రెడ్డి**
మునుగోడు నియోజకవర్గ ఇంఛార్జీ

---

**జనసేన కార్యాలయం ప్రారంభ వేడుకకు**
**హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము.**




**మీ... అళహరి సుధాకర్**
జనసేనపార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 18 ఫిబ్రవరి 2024


## ప్రజలకు చేరువ కావటమే పవనన్న ప్రజాబాట లక్ష్యం: బొర్రా



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి, ప్రజలకు చేరువ అవటమే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లక్ష్యమని అందుకే ప్రజాబాట కార్యక్రమాన్ని రూపొందించారని జనసేన సత్తెనపల్లి సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు అన్నారు. శనివారం పట్టణంలోని 16వ వార్డులో పవనన్న ప్రజాపాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా శాస్త్రి నగర్ లోని సీయోను దేవాలయంలో ప్రార్థనలు అనంతరం ఇంటింటికి పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ప్రతి ఇంటికి తిరిగి పవన్ కళ్యాణ్ లక్ష్యాలను ఆశయాలను భవిష్యత్తు హామీలను భరోసాలను ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. రైతులకు అండగా యువతకు మహిళలకు భరోసాగా వృద్ధులకు ఆసరాగా జనసేన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు భారీగా పాల్గొని విజయప్రదం చేయటం చాలా సంతోషాన్నిచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, ఏడో వార్డు కౌన్సిలర్ రంగశెట్టి సుమన్, ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు బత్తుల కేశవ, నకరికల్లు మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మి శ్రీనివాస్, ముప్పాళ్ళ మండల అధ్యక్షులు సిరిగిరి పవన్ కుమార్, దార్ల శ్రీను, మాజీ సర్పంచ్ ఉదయ్ భాస్కర్, పుష్ప నామాల, రామిసెట్ట శ్రీను, 16వ వార్డు కౌన్సిలర్ అబ్రహం, జయబాబు, చిలకా కోటి, తాళ్లూరి కుమార్, కొమ్మంపాటి దానియేలు, జనసేన, తెలుగుదేశం నాయకులు, వీర మహిళలు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బొర్రా సమక్షంలో జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం, నకరికల్లు మండలం, కుంకలగుంట గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి నకరికల్లు మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మి శ్రీనివాస్, కుంకలగుంట గ్రామ నాయకులు తాడికొండ అంకారావు, మదినేని గురవయ్య, జనసేన ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ దమ్మవరం నాగభూషణ్, జనసేన వాలంటీర్ ఆవుల రమణయ్య, ఆధ్వర్యంలో జనసేన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బొర్రా వెంకట అప్పారావు సమక్షంలో బందెల సుమిత్ వైసీపీ నంబర్, బండెల సామ్యుల్, గాలి సాగర్, లంజపల్లి గణేష్, గాలి క్రాంతి కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరారు.



## పండ్రా రంజిత్ మిత్రుల సంబరాలు




శతఘ్ని న్యూస్: కడప, జనసేన పార్టీ 2024 ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ రాయలసీమ జోన్ 1 కో-కన్వీనర్ గా పండ్రా రంజిత్ కుమార్ కు పదవి రావడంతో కడపలో తన ఆప్తులు మిత్రులు సంబరాలు చేసుకున్నారు. అందులో భాగంగా మొదట జనసైనికులు రామసిద్దు, రాము, శివ, వారి బృందం కడపలో రంజిత్ కుమార్ ను ప్రత్యేకంగా కలిసి శాలువ బొకే సత్కరించారు. మరియు కడప స్థానిక 48వ డివిజన్ అక్కయ్యపల్లిలోని సాయికృష్ణ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణసంచా కాల్చి ఆయనకు ఘనస్వాగతం పలికి శాలువా బొకేతో సత్కరించారు. అనంతరం కడప జనసేన పార్టీ నాయకులు అబ్బన్నగారి రాజగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక ప్రేమాలయ ఆశ్రమంలో నిరుపేద అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి వారి మధ్యలో సంబరాలు చేసుకొని అతనికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం నాయక్, బాలు నాయక్, కుమార్ నాయక్, సుధీర్ నాయక్, రూప్ కుమార్, మనీ, వంశీకృష్ణ, రాజా, రాజశేఖర్, జానీ, సద్దాం, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడిగా దొంతమాల జగదీష్

శతఘ్ని న్యూస్: చిలుకూరు గ్రామ నూతన జనసేన పార్టీ కార్యవర్గాన్ని ప్రకటిస్తూ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులుగా నియమితులైన దంతమాల జగదీష్ ను, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన ధారా పూర్ణచంద్రరావును మరియు గ్రామ నూతన కార్యవర్గ సభ్యులకు ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు పోలిశెట్టి తేజ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర జనసేన పార్టీ అధికార ప్రతినిధి మరియు మైలవరం నియోజవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్ రావు(గాంధీ) మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసామని రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని గ్రామ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ నాయకులు కళ్యాణ్ రావు, భరత్, యశ్వంత్, వెంకటకృష్ణ, కిషోర్, బాలరాజు మరియు కార్యకర్తలు, చిలుకూరు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.




# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 18 ఫిబ్రవరి 2024




## ప్రచార కమిటీ ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: ఒంగోలు కాపు కళ్యాణ మండపంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్ జడబాల నాగేంద్ర అధ్యక్షతన ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ ముఖ్య అతిధిగా ప్రచార కమిటీ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా షేక్ రియాజ్ మాట్లాడుతూ జడబాల నాగేంద్ర వారి అనుభవాన్ని జనసైనికుల కూడా పంచుతూ వినూత్న రీతిలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ భావజాలాన్ని ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రచారం చేయాలని, దానికి మా సహకారం ఎప్పుడూ ఉంటుందని, కొద్దిరోజుల్లో విడుదలయ్యే ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే ప్రక్రియలో జడబాల నాగేంద్ర జనసైనికులను సమన్వయం చేసుకొని కీలకపాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు సుంకర సాయిబాబా, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, సంతనూతలపాడు పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కందుకూరి బాబు, కొండేపి పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ మనోజ్, కనిగిరి పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నాగిశెట్టి బ్రహ్మయ్య, ఒంగోలు నగర జనసేన పార్టీ అధ్యక్షులు మలగా రమేష్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, మొహమ్మద్ యూనిస్, కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, దండే అనిల్, కందుకూరి వాసు, సింగరాయకొండ మండల అధ్యక్షులు అయినాబత్తిన రాజేష్ మరియు నగర కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రజా కంఠక పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయటమే అందరి లక్ష్యం కావాలి




శతఘ్ని న్యూస్: గుంటూరు, వైసీపీ నియంతృత్వ ధోరణిపై ప్రజల్లో సైతం అగ్రహజ్వాలాలు పెల్లుబికుతున్నాయని, వైసీపీ ప్రజా కంఠక పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయటమే అందరి లక్ష్యం కావాలని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా 55 డివిజన్ అధ్యక్షుడు కొనిదేటి కిషోర్ ఆధ్వర్యంలో డొంకరోడ్డు పరిసర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ప్రజలతో ముఖాముఖి అయ్యారు. స్థానిక సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యుడు ముస్తఫాకి పదేళ్లు శాసనసభ్యుడిగా అధికారం ఇచ్చినా కనీస మౌళిక సదుపాయాలు కల్పించలేకపోయాడని విమర్శించారు. కనీసం ప్రజలకి తాగేందుకు రక్షిత మంచినీరు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారని దుయ్యబట్టారు. డయేరియాతో ఇప్పటివరకు ముగ్గురు మృత్యువాత పడితే ముస్తఫా ఎక్కడ దాక్కున్నాడని మండిపడ్డారు. రకరకాల డ్రామాలాడుతూ నటనలో కమల్ హాసన్ ని మించిపోయాడని ఎద్దేవా చేశారు. ఎన్నికలు అతి సమీపంలోనే ఉన్నాయని ప్రజలెవరూ కూడా ఏమరుపాటుగా ఉండొద్దన్నారు. మూడు నెలల్లో రాష్ట్రంలో రాజకీయంగా పెనుమార్పులు రానున్నాయని. మంచి పాలకులను ఎన్నుకోవాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నేరేళ్ళ సురేష్, జిల్లా అధికార ప్రతినిధి ఆల్ల హరి, టిడిపి నాయకులు సౌపతి రత్నం, టిడిపి డివిజన్ ప్రెసిడెంట్ నవీన్, టి.ఎన్.ఎస్.ఎఫ్ ఉప్పుటూరి వెంకట్, పట్టణ ఉపాధ్యక్షులు చింతా రేణుకా రాజు, కార్పొరేటర్లు దాసరి లక్ష్మి దుర్గ, యర్రంశెట్టి పద్మావతి, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు బిట్రగుంట మల్లిక, బందెల నవీన్ బాబు, స్థానిక డివిజన్ అధ్యక్షులు కొడిదెటి కిషోర్, కార్మిక నాయకుడు సోమి ఉదయ్, నగర ప్రధాన కార్యదర్శులు సూరిశెట్టి ఉదయ్, యడ్ల నాగమల్లేశ్వరరావు, పావులూరి కోటేశ్వరరావు, తిరుమలశెట్టి కిట్టు, నగర కార్యదర్శి కలగంటి త్రిపురా కుమార్, జలగం మల్లేశ్వరి , 3వ డివిజన్ అధ్యక్షులు మాదాసు శేఖర్, 8వ డివిజన్ అధ్యక్షులు జడ సురేష్, గడదాసు అరుణ పాకనాటి రమాదేవి, శ్రీపతి భూషయ్య, మహంకాళి శ్రీనివాస్ రావు, నాదెండ్ల రాము, మెహబూబ్ బాషా, 51వ డివిజన్ అధ్యక్షులు గాజుల రమేష్ , 9వ డివిజన్ అధ్యక్షులు గట్టు శ్రీకాంత్, 44వ డివిజన్ అధ్యక్షులు పవన్ వెంకి, 4వ డివిజన్ ప్రెసిడెంట్ శాంతి కుమార్, 56 వ డివిజన్ ప్రెసిడెంట్ పులిగడ్డ నాగేశ్వరరావు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి జనసేన కార్యక్రమం 61వ రోజు

శతఘ్ని న్యూస్: మదనపల్లె నియోజకవర్గం, మదనపల్లి టౌన్ అనిబిసెంట్ సర్కిల్ నుండి బెంగళూరు రోడ్డు, చిప్పిలి ప్రాంతాల్లో మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, నా సేనకోసం నా వంతు రాష్ట్ర కమిటీ సభ్యులు, చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనిత ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి జనసేన కార్యక్రమం 61 వ రోజు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది మరియు పారిశ్రామిక అభివృద్ధి లేదని తమిళనాడు అంటేనే అత్యధిక పరిశ్రమలు ఉన్న రాష్ట్రం, తెలంగాణ అంటే క్యాపిటల్ ఐటి, లైఫ్ సైన్సెస్, కర్ణాటక అంటే ఫార్చ్యూన్ 500 కంపెనీలో 400 కంపెనీలు కర్ణాటకలోనే ఉన్నాయి, నీతి అయోగ్ ఇన్నోవేషన్ ఇండెక్స్ లో కర్ణాటక మొదటి స్థానంలో ఉంది. గుజరాత్ అంటే వాణిజ్య వ్యాపార కేంద్రం ఆన్ సోర్ ఆయిల్ రిఫైనరీ. మహారాష్ట్ర అంటే దేశ ఆర్థిక రాజధాని ముంబై ఉన్నది. ఇక్కడే ఆఫ్ సోర్ క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి ఇక్కడి నుండి జరుగుతుంది .బీహార్ అంటే పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం. కానీ మన రాష్ట్ర పరిస్థితి వస్తే ఆంధ్రప్రదేశ్ అంటేనే దేశంలో అతిపెద్ద రాష్ట్రాల్లో ఐదవ స్థానం ఉంది తప్ప పరిశ్రమల్లో అధమ స్థానం కానీ దేశంలోనే అతి ధనవంతులైన ముఖ్యమంత్రి మాత్రం మొదటి స్థానంలో ఉన్నారు. రాష్ట్రాన్ని మాత్రం అందకారంలోకి నెట్టేసారని, ఈ విషయాన్ని ప్రత్యక్షంగా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయినటువంటి ఇన్వెస్ట్ ఇండియా ప్రస్తావించింది. దేశంలో పారిశ్రామికంగా ఒక ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కొక్క ప్రత్యేకత ఉంటే ఏపీ విషయానికి వచ్చేసరికి ప్రత్యేకత గురించి ఏమి చెప్పాలో తెలియక అతి పెద్ద రాష్ట్రం అంటూ సరిపెట్టింది ,ఇది ఐదేళ్ల జగన్ పరిపాలనలో మన ఆంధ్రప్రదేశ్ పొందిన ప్రత్యేకత ఇది మన రాష్ట్రానికి లభించిన గుర్తింపు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ రామాంజనేయులు నా సేన కోసం నా వంతు కార్యవర్గ కమిటీ సభ్యులు శ్రీమతి దారం అనిత, మదనపల్లి పట్టణ అధ్యక్షులు జగదీష్ బాబు, మదనపల్లి జనసేన నాయకులు కుప్పాల శంకర, కోటకొండ చంద్రశేఖర్, ధరణి జనసేన సోను, షేక్ యాసిన్, అశ్వత్ గంగాధర, శ్రీనివాసులు, శ్రీనాథ్, గణేష్, సుప్రీమ్ హర్ష, నవాజ్, శేఖర, బహదూర్, వీర మహిళలు పద్మావతి, సురేఖ, ప్రభావతి, లక్ష్మి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.



## వీరబల్లె మండలంలో జనంలో జనసేన కార్యక్రమం



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం, వీరబల్లె మండలంలో రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు ఆదేశాలమేరకు జనంలో జనసేన కార్యక్రమం ఆమూరి వాండ్లపల్లె, పుత్తావాండ్లపల్లె, కావలిగడ్డలలో జనసేన నాయకులు జనసైనికులు ఇంటింటికి ప్రచారం చేసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను ఎన్నికల గుర్తు గాజు గ్లాస్ ను వివరించి కరపత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను సేకరించి రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో జనసేన పార్టీ ద్వారా పరిష్కారం చూపుతామని జనసేన నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరబల్లె మండల జనసేన నాయకులు చింతల దినేష్, సురేష్, ఆంజనేయ రెడ్డి, శివానంద, హర్షవర్ధన్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తవణంపల్లెలో జనసేన-తెలుగుదేశం పార్టీ ఇంటింటి ప్రచారం




శతఘ్ని న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లె మండలంలో తెలుగుదేశం నాయకులు డాక్టర్ కలికిరి మురళిమోహన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎగువ తవనంపల్లి పంచాయతీ మిట్టపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంను డాక్టర్ కలికిరి మురళిమోహన్ నిర్వహించడం జరిగింది. రానున్న జనసేన – టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు అందించనున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు టిడిపి నాయకులు డాక్టర్.కలికిరి మురళిమోహన్, జనసేన మండల అధ్యక్షులు శివ, ప్రధాన కార్యదర్శి ఉదయ్ మరియు సీనియర్ నాయకులు నాగేంద్ర మరియు జనశైనికులు వేణుగోపాల్, మనోజ్, శ్యామ్, గుణశేఖర్, నిఖిల్, పృధ్వీ, యుగంధర్, తారక్, నితీష్, లోకేష్, హరీష్, సత్య తెలుగు దేశం మండల పార్టీ అధ్యక్షుడు దిలీప్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మధుకుమార్, మాజీ జెడ్పిటీసి సభ్యులు వెంకటేష్ చౌదరి, మరియు ఇరు పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 18 ఫిబ్రవరి 2024







## మినీ ఫిషింగ్ హర్బర్లో టీ విత్ డాక్టర్ బాబు



శతఘ్ని న్యూస్: రాజోలు నియోజకవర్గం, అంతర్వేది పల్లిపాలెం మినీ ఫిషింగ్ హోర్బర్ ను సందర్శించి మత్స్యకార సోదరులను కలిసి వారు పడుతున్న ఇబ్బందులను, సమస్యలను రాజోలు నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ రమేష్ బాబు అడిగి తెలుసుకున్నారు. గాజు గ్లాసులో టీ అందరికి ఇచ్చి సుదీర్ఘకాలం వారితో మాట్లాడి,

**హార్బర్లో మంచినీటి సదుపాయం లేదని**

**కరెంటు సౌకర్యం లేదని**

**వలలు కుట్టు పనికి షెల్టర్ లేదు**

**దూర ప్రాంతాలనుండి వేటకు వచ్చే వారికి మౌళిక సదుపాయాలు లేవని వారు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు.**

ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ జనసేన పార్టీ మత్స్యకారులకు అండగా ఉంటుంది అని, రాబోయే జనసేన– టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం దృష్టికి హోర్బర్ లోని సమస్యలను తెలిపి పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రావూరి నాగు, యెనుముల వెంకటపతి రాజా, అల్లూరి రంగరాజు, కొంతం నరసింహారావు, ఎంపిటిసి ఉండపల్లి అంజి, అంతర్వేది దేవస్థానం ఎంపిటిసి బైరా నాగరాజు, మండల కార్యదర్శి బొమ్మిడి ఏడుకొండలు, పల్లిపాలెం గ్రామశాఖ అధ్యక్షులు దుర్గాప్రసాద్, మల్కిపురం ఎంపిటిసి జక్కంపూడి శ్రీదేవి శ్రీనివాస్, బట్టేలంక ఎంపిటిసి ఆవుపాటి శివజ్యోతి సుబ్రహ్మణ్యం, సఖినేటిపల్లి మండల ప్రధాన కార్యదర్శి జిల్లెల రక్షక్, మల్కిపురం మండలం ప్రధాన కార్యదర్శి నల్లి ప్రసాద్, గొంది గ్రామశాఖ అధ్యక్షులి కొల్లు వెంకట రాజు, జనసేన నాయకులు పల్లిపాలెం జనసేన గ్రామ కార్యవర్గం జనసైనికులు, కరవాక గ్రామ జనసైనికులు పాల్గొనడం జరిగింది.





## పలు కుటుంబాలను పరామర్శించిన బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, తూర్పు గానుగూడెం గ్రామంలో తోట పెద్దకాపు కుమారుడు తోట రామకృష్ణ గత కొన్ని రోజుల క్రితం కాలికి ఆపరేషన్ చేయించుకున్నారనే విషయం స్థానిక జనసేన శ్రేణుల ద్వారా తెలుసుకుని వారిని రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ పరామర్శించడం జరిగింది.

రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, తూర్పు గానుగూడెం గ్రామంలో బొప్పన విష్ణు హార్ట్ ఆపరేషన్ చేయించుకుంటారనే విషయం స్థానిక జనసేన శ్రేణులు ద్వారా తెలుసుకుని వారిని రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ పరామర్శించడం జరిగింది.

రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, రాజానగరం గ్రామంలో డొంక రమణ గత కొన్ని రోజుల క్రితం కాలికి గాయంతో ఇంట్లో చికిత్స పొందుతున్నారనే విషయం స్థానిక జనశ్రేణుల ద్వారా తెలుసుకుని వారిని వారిని రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ పరామర్శించడం జరిగింది.

రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, తూర్పు గానుగూడెం గ్రామంలో కీ.శే.గళ్ళా లక్ష్మణరావు ఇటీవల స్వర్గస్తులయ్యారనే విషయం స్థానిక జనసేన శ్రేణుల ద్వారా తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ పరామర్శించడం జరిగింది.

రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం,సూర్యరావు పేట గ్రామంలో రాపాక సత్తియ్య భార్య బుల్లి అమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు అనే విషయం స్థానిక జనసేన శ్రేణుల ద్వారా తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను వారిని రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ పరామర్శించడం జరిగింది.

రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, కానవరం గ్రామంలో కీ.శే. తిరగటి సుబ్బారావు ఇటీవల స్వర్గస్తులయ్యారు అనే విషయం స్థానిక జన శ్రేణుల ద్వారా తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ పరామర్శించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వారి వెంట జనసేన పార్టీ సీనియర్ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ కు వినతిపత్రమిచ్చిన గజపతినగరం జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: గజపతినగరం, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన గజపతినగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రాపు సురేష్, విజయనగరం జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు డా.రవికుమార్ మిడతాన మరియు టిడిపి ఇంచార్జ్ డా.కే నాయుడు నారా లోకేష్ కి విజయనగరం జిల్లాలో ఉన్నటువంటి ప్రధానమైన సమస్యలు వివరించి, వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తెలుగుదేశం మరియు జనసేన ప్రభుత్వం ఏర్పడక ప్రధానమైన సమస్యలపై మీరు స్పందించి తగు న్యాయం చేయాల్సిందిగా కోరడం జరిగింది. గజపతినగరం నియోజకవర్గంలో గంట్యాడ మండలంలో ఉన్నటువంటి తాటిపూడి జలాశయం మరమ్మతులు చేసి కాలువలు బాగు చేసి పంటకు నీరు అందే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది, అలాగే జామి మండలం భీమసింగ్ సుగర్ ఫ్యాక్టరీకు ఐదు కోట్లు మంజూరు చేసి, ఫ్యాక్టరీ మళ్లీ రీస్టార్ట్ అయ్యే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది. జిల్లాలో క్యాన్సర్ హాస్పిటల్ నిర్మించాలి, శ్రీకాకుళం విజయనగరం జిల్లా ప్రజలకు చాలా ఉపయోగపడుతుంది. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ విజయనగరం జిల్లాలో ఏర్పాటు చేస్తే, యువతకి మంచి శిక్షణ, తద్వారా ఉపాధి అవకాశం ఏర్పడుతుంది, జిల్లాలో నాలుగు సెంటర్లు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది. ఉమెన్ డెలివరీ సెంటర్స్ విజయనగరం జిల్లాలో 9 నియోజకవర్గాలుగాను, సరైన వైద్య సదుపాయం లేక కడుపులోనే బిడ్డలు చనిపోయే పరిస్థితి ఏర్పడింది. దీనిపై మీరు ఆలోచించి ప్రతి 30 కిలోమీటర్లకు ఒక ఉమెన్ హెల్త్ కేర్ సెంటర్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది. జిల్లాలో ఉన్నటువంటి గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్యం, రవాణా,నీటి సదుపాయం ఇప్పటికీ కూడా లేదు. చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మధ్యనే తల్లి మరణించారు సరైన వైద్యం మరియు రవాణా సదుపాయం లేక. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో యువతి యువకులు ఇంటర్ డిగ్రీ విద్యార్థులు కాలేజీలు వెళ్లి రావడానికి సరైన రవాణా సదుపాయం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. బస్సు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 18 ఫిబ్రవరి 2024







## పవన్ కళ్యాణ్ కోసం ఎదురుచూస్తున్న గాజువాక



శతఘ్ని న్యూస్: గాజువాకలో జనసేన పిఏసి సభ్యులు కోన తాతారావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. గెలుపే లక్ష్యంగా రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, ఇప్పటికే నిర్మాణమైన కార్యవర్గం బూతుస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు స్వేచ్ఛగా ఎన్నికల ప్రక్రియ జరిగే విధంగా ఓటరు లిస్టులను పరిశీలన చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గాజువాక నుంచి శాసనసభకు పోటీ చేయాలని కోన తాతారావు సర్వ సభ్య సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టగా, కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించి పార్టీ అధిష్టానానికి పంపించడం జరిగింది. గాజువాకలో ఉన్న దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలతో ప్రజలు సతమతమౌతున్నారు. ఉక్కు నిర్వాసితులు, గంగవరం పోర్టు నిర్వాసితులు, ఫార్మా నిర్వాసితులు, ఏ.పి.ఐ.ఐ.సి నిర్వాసితులు, గాజువాక హౌస్ కమిటి వంటి అనేక సమస్యలు నియోజకవర్గంలో ఉన్నందున, గాజువాకలో జనసేన పోటీ చేస్తే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయుకులు గడసాల అప్పారావు, తిప్పల రమణారెడ్డి, దల్లి గోవింద్ రెడ్డి, గంధం వెంకటరావు, పోల రౌతు వెంకట రమణ, గవర సోమశేఖర్, మాక షాలిని, కరణం కనకారావు, దాసరి జ్యోతి, రెడ్డి, కోన చిన అప్పారావు, రౌతు గోవింద్, అరవింద్, త్రినాథ్, చైతన్య, కనకరాజు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ భోగాంజనేయ స్వామి బ్రహ్మోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలంలో నూకినేన్ని పల్లిలో ఎంతో విభవంగా జరిగే శ్రీశ్రీశ్రీ భోగాంజనేయ స్వామి బ్రహ్మోత్సవం శుకరవారం నుంచి మొదలైన సందర్భంగా శనివారం ఉదయం నందలూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నూకినేన్ని పల్లి జనసైనికుల చేతుల మీదగా పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాబోవు ఎన్నికలలో జనసేన–టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడాలని రాజంపేటలో ఎవరికి టికెట్ ఇచ్చిన పార్టీ నిర్ణయం మేరకు కలిసి పని చేసి జనసేన పార్టీని గెలిపించుకోడానికి మీ సహకారం కావాలి అని ఆ ఊరి పెద్దలతో కూర్చొని చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొట్టే శ్రీహరి, నందు, వెంకటేష్ శాంభవ్, ప్రసాద్ ఈశ్వర్, బాబ్జీ, కళ్యాణ్, ప్రకాష్, మోహన్, ప్రవీణ్, శివ, మళ్ళి, కుమార్, ఉమ్మడి కడప జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు గురివిగారి వాసు పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

## అధికారుల సమక్షంలో నిజాలు తేల్చండి



శతఘ్ని న్యూస్: పార్వతీపురం నియోజకవర్గం, పార్వతీపురం పట్టణం గత మూడు రోజులుగా టీడీపీ, వైసీపీల మధ్య విమర్శ, ప్రతి విమర్శలు జరుగుతున్నాయి అని అందరికీ తెలిసిన విషయమే. అయితే అవి ముదిరి ఆధారాలు లేని వ్యక్తిగత విమర్శలకు దారితీస్తున్నాయి. అక్కడితో ఆగక స్థానిక కౌన్సిలర్ ఇళ్ళను ముట్టడించడం అనేది మంచి వాతావరణం కాదని ప్రెస్ ముఖంగా జనసేన నాయకులు చందక అనీల్, రెడ్డి కరుణ, రాజాన రాంబాబు, సిరిపురాపు గౌరీ, మాణేపల్లి ప్రవీణ్ రెడ్డి నాగరాజు, నడుకూరు శ్రీను తదితరులు ప్రశ్నించారు. అనంతరం జనసేనపార్టీ నాయకులు చందక అనీల్ మాట్లాడతూ ఇది మంచి వాతావరణం కాదని, ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ వ్యక్తిగత దాడులు అనేవి జనసేన తీవ్రంగా ఖండిస్తుంది అని అన్నారు. వ్యక్తిగత విషయాలపై హుషారుగా ప్రెస్ మీట్ పెట్టిన మీరు మీ కౌన్సిలర్ స్థలం కోసం దేవునిబంద మధ్యలో మట్టి రోడ్ వేసుకున్నారు దానిగురించి వివరణ ఇవ్వండి. ఒక సామాన్యుడు ఇల్లు కట్టుకోవడం కోసం ఇసుక వేస్తే సచివాలయం సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది రకరకాల ప్రశ్నలతో హింసిస్తారే అలాంటిది దేవుడు బంద మధ్యలో రోడ్డు వేస్తే ఏ అధికారులకు ఎందుకు కనిపించలేదు దీని వెనక ఎవరు ఉన్నారు..? అది కూడా మీరు ప్రెస్ మీట్ లో చెప్పండి అని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు కి సూటిగా ప్రశ్నించారు. ఇకనైనా ఈ వ్యక్తిగత ఆరోపణలు ఆపండి ఎలక్షన్లో ఎవరు బలం ఏంటో తేల్చుకొందాం పార్వతీపురం అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు.

## మెరుగైన సంక్షేమ పథకాలతో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు తథ్యం: ఏపీ శివయ్య

శతఘ్ని న్యూస్: ఉమ్మడి చిత్తూరు జిల్లా, ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి తన ఎన్నికల శంఖారావం సిద్ధం సభలలో రాష్ట్ర ప్రజలు వైసీపీకి ఓటు వేయకపోతే ఇప్పుడున్న సంక్షేమ పథకాలన్నీ తీసివేస్తారని రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వాస్తవానికి జనసేన–తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వంలో ఇప్పుడున్న సంక్షేమ పథకాలతోపాటు మరిన్ని మెరుగైన సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ఉమ్మడి ప్రభుత్వం పనిచేస్తుందని ఏపీ శివయ్య తెలిపారు.

## పాంచాల రేవు వద్ద భూమిపూజ నిర్వహించిన అడబాల తాతకాపు



శతఘ్ని న్యూస్: పి.గన్నవరం, మామిడికుదురు మండలం లూటుకుర్రు గ్రామంలో వాడబోది డ్రైన్ వద్ద నూతనంగా నిర్మించనున్న పాంచాల రేవు వద్ద గ్రామ సర్పంచ్, పి గన్నవరం నియోజకవర్గ సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు భూమిపూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా సువారపు చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు



శతఘ్ని న్యూస్: మదనపల్లి రూరల్ మండలం ఉపాధ్యక్షులు సువారపు చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా మదనపల్లి కమ్మవీధిలో జనసేన పార్టీ కార్యాలయంలో గంగారపు రామదాస్ చౌదరి ఆదేశాల మేరకు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, జిల్లా జాయింట్ సెక్రటరీలు సనా ఉల్లా, గజ్జల రెడ్డెప్ప, రూరల్ మండలం అధ్యక్షులు గ్రానైట్ బాబు, పట్టణ ఉపాధ్యక్షులు పురం నగేష్, రూరల్ మండలం ఉపాధ్యక్షులు కుమార్, నిమ్మనపల్లి సీనియర్ నాయకులు తోట కళ్యాణ్, రూరల్ ప్రధాన కార్యదర్శి పవన్ శంకర, సెక్రటరీ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బూడిదే సుమన్ కు నివాళులర్పించిన కిల్లో రాజన్



శతఘ్ని న్యూస్: పాడేరు, పెదబయలు మండలం బోంగరం పంచాయతీ వంచుర్బ గ్రామానికి చెందిన బూడిదే సుమన్ అనే గిరిజన స్టూడెంట్ యూనియన్ నాయకులు, బాల్యంలోనే అమ్మను కోల్పోయి అన్నో కష్టాలను ఎదుర్కొన్నప్పటికి తన బాధను దిగమింగుకొని చెరగని చిరునవ్వుతో ప్రజల కష్టమే తన కష్టంగా భావించి హక్కుల కోసం, విద్యార్థుల సంక్షేమం కోసం అహర్నిశలు, అలుపెరుగని పోరాట యోధుడు దూరమవ్వడం గిరిజన జాతికే తీరనిలోటు. విషయం తెలుసుకొని హుటాహుటిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా జాయింట్ కార్యదర్శి కిల్లో రాజన్(ఎల్.ఎల్.బి) పెదబయలు మండలం బోంగరం పంచాయతీ వంచుర్బ గ్రామానికి వెల్లి అంతిమ యాత్రలో పాల్గొని పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

## తాడి పొన్నమ్మకు నివాళులర్పించిన పితాని



శతఘ్ని న్యూస్: ముమ్మిడివరానికి చెందిన స్వర్గీయ తాడి తాతారావు సతీమణి మరియు తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు తాడి నరసింహారావు తల్లి అయిన తాడి పొన్నమ్మ పెద్దకార్యంలో జనసేన పార్టీ పీఏసీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానబోయిన మల్లికార్జునరావు, దూడల స్వామి, పితాని రాజు, దొమ్మేటి ప్రసాద్, వంగా సీతారాం, గుత్తుల శంకర్ విత్తనాల రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 18 ఫిబ్రవరి 2024





## పెండింగ్ లో ఉన్న ప్రతి పనిని ప్రజా ప్రభుత్వంలో పూర్తి చేస్తాం



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గం, మనుబోలు మండలం, రాజోలు గ్రామపంచాయతీ పరిధిలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలను శనివారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ రాజోలు గ్రామపంచాయతీ పరిధిలో మండల ప్రజా పరిషత్ పాఠశాల భవనం పెచ్చులూడి శిథిలావస్థలో ఉంది. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో పక్కనే నూతన భవనం కొంతవరకు నిర్మాణం జరిగింది. ఈ ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాల 9 నెలలు అవుతుంటే నిర్మాణంలో ఉన్న భవనాన్ని పూర్తి చేయలేకపోయింది. రెండవది ఈ స్కూల్ నందు ఎలిమెంటరీ స్కూల్ పిల్లలు 14 మంది, అంగన్వాడి పిల్లలు 16 మంది ఉన్నారు. ఈ భవనం పెచ్చులూడి పిల్లల తల మీద పడితే వాళ్లకి ఏదైనా ప్రమాదవశాత్తు జరగడానికి జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు. ప్రభుత్వ అధికారులు, రాష్ట్ర మంత్రి, స్కూల్ టీచర్లు ఎవరు బాధ్యత వహిస్తారు. ఎందుకని గత ప్రభుత్వం నిర్మాణం చేసిన భవనాన్ని పూర్తిస్థాయిలో నిర్మించి ఇవ్వలేకుండా పెండింగ్లో పెట్టారు. అది ప్రజల సొమ్ము కాదా మీకు బాధ్యత లేదా ఇక రెండో నెలకి ప్రభుత్వం రారబోతుంది. జనసేన తెలుగుదేశం కలిసి ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపించబోతున్నాయి. ఈ సర్వేపల్లి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ప్రతి పనిని కూడా ప్రజా ప్రభుత్వంలో పూర్తి చేస్తాం. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని, మండల ప్రసాద్ నాయకులు జాకీర్, కోటిరెడ్డి, సుధాకర్, శ్రీను, నరసింహులు, వెంకటాచల మండల కార్యదర్శి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక నుండి కాసులు పిండుకొనే విద్యలో మహాప్రావీణ్యులు వైసీపీ నాయకులు: రియ



శతఘ్ని న్యూస్: రాష్ట్రాన్ని తవ్విపారెయ్యడంలో వాళ్ళు ఉద్దండ పిండాలు. ఇసుక ర్యాంపుల్లో వేలాది లారీలు, వందలాది మంది కార్మికులు, పదుల సంఖ్యలో ప్రొక్లెయినర్ల ఇసుక తవ్వకాలు రాత్రింబవళ్ళు కొనసాగుతున్నాయి. లారీలు వెళ్ళేందుకు నదుల్లో ఏకంగా రోడ్లు నిర్మించారంటే అధికార పార్టీ వైసీపీ నాయకుల ఆగడాలు ఎంత తెగించాయో ప్రజలు అర్థం చేసుకోవాలి. నదీ ప్రవాహానికి అడ్డంగా రోడ్డు వేయకూడదన్న నిబంధన ఉన్నా, దాన్ని తుంగలో తొక్కి సహజ సంపదను యధేచ్ఛగా దోపిడీ చేస్తున్నారు. బకాసురుడి ఆకలి అయినా తీరుతుందేమో కానీ అధికార పార్టీ నాయకుల ధన దాహం తీరేటట్లు లేదు. ధన దాహంతో భవిష్యత్ను తవ్వేస్తున్నారు. విచ్చలవిడి ఇసుల తవ్వకాలు భావితరాల అవసరాలకు, జలసంక్షోభానికి, పర్యావరణ విఘాతానికి ప్రధాన కారణం కాబోతున్నాయి. ప్రకృతి ప్రసాదించిన జాతి సంపదను కాపాడాల్సిన ప్రభుత్వ పెద్దలు ఇసుక మాఫియాకు అండగా నిలుస్తున్నారు. రాష్ట్రంలో కృష్ణా, గోదావరి,పెన్నానదులలో కాక చిన్న, చిన్న ఉపనదుల్లో ఏళ్ల తరబడి కొండలు వలే, గుట్టలు వలె పడివున్న ఇసుకను వేలాది లారీలతో కొల్లగొట్టేస్తున్నారు. జలవనరుల పరిరక్షణ చట్టాలు, నిబంధనలు ఎన్ని వున్నా ఆ నిబంధనలు ఉల్లంఘించి మరీ తవ్వేస్తున్నారు.

1–2 మీటర్లు లోతు కన్నా ఎక్కువ తీయకూడదు. కానీ ఇసుక ఎంత లోతు ఉంటే అంత లోతు తవ్వేస్తున్నారు. కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతాల గ్రామాలలో ఉన్న ఇసుక ర్యాంపులు అధికార పార్టీ నాయకులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ఇసుక మాఫియా బరితెగించి ఇసుకను తరలిస్తున్న పద్దతిని చూస్తే కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి. కృష్ణా నదికి అడ్డంగా పెద్ద,పెద్ద తూములు వేసి కృష్ణా నదిలో రోడ్డు నిర్మించారు. దీనిని బట్టి ఇసుక మాఫియా ఎంత యథేచ్ఛగా సహజ వనరులను దోపిడీ చేస్తున్నదో అర్థం అవుతుంది. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఇసుకను వ్యాపార వస్తువుగా మార్చడంతో ఇసుక మాఫియా రాష్ట్ర భవిష్యత్ తవ్వి పారేస్తుంది. అనుమతి 2 కోట్ల టన్నులు ఉంటే, 6 కోట్ల టన్నుల వరకు తవ్వుతున్నారు. ఏడాదికి రూ.10 వేల కోట్ల దోపిడీ జరుగుతుంది. మొత్తంగా 50 వేల కోట్ల దోపిడీ జరిగింది.

జగన్ నాలుగేళ్లలో 3 సార్లు ఇసుక పాలసీలు మార్చారు. తెలుగుదేశం హయాంలో ట్రాక్టర్ ఇసుక రూపాయలు 1500 ఉండగా జగన్ హయాలో ట్రాక్టర్ రూపాయలు 5000 వేలకు చేరింది. రాష్ట్రంలో జయప్రకాష్ పవర్ వెంచర్స్ పేరుతో అధికార పార్టీ పెద్దలు యథేచ్ఛగా సాగిస్తున్న ఇసుక దోపిడీకి కారణం జేపీ వెంచర్స్ కాదని, ఆ సంస్థే అధికారికంగా స్టాక్ ఎక్స్చేంజీలకు తెలిపినట్లు సమాచారం. ఇసుక తవ్వేది తాను కాదని, విక్రయించేదీ కూడా తాను కాదని ఆ సంస్థ చెబుతోంది. ఇసుక రేవుల్లో బిల్లులు మాత్రం జేపీ సంస్థ పేరుతో జారీ అవుతున్నాయి. ఈ పని వేరే వాళ్లు సబ్ కంట్రాక్ట్ తీసుకొన్నారని జేపీ సంస్థ చెపుతోంది. అధికారికంగా సబ్ కంట్రాక్ట్ వేరే వాళ్లకు ఇచ్చినప్పుడు బిల్లులు మాత్రం జేపీ పేరుతో ఇవ్వడం ఏమిటి? జేపీ సంస్థ ముసుగులో అధికార పార్టీ నాయకులు ఇసుక బొక్కుతున్నట్లు బట్టబయలైంది. రాష్ట్రంలో ఇసుక పేరుతో జరుగుతున్న దోపిడీ భాగోతాన్ని జేపీ సంస్థ నివేదిక బట్టబయలు చేసింది. రాష్ట్రంలో ఏడాదికి రూ.10 వేల కోట్ల చొప్పున నాలుగేళ్లలో రూ. 40 వేల కోట్ల మేర ఇసుకను రేవుల్లో తవ్వి విక్రయించినట్లు సమాచారం. ప్రభుత్వానికి మాత్రం చిల్లర చెల్లించి ఇసుకాసురులు కనక రాశులు పోసుకుంటున్నారు.

దీనిపై చంద్రబాబు ప్రశ్నించినా ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాధానం లేదు. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఇసుక దోపిడీ జరుగుతుంది అంటూ ఆరోపణలు చేసి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి, ఇసుక దోపిడీకి లాకులెత్తారు. ఇసుక దొరకకుండా చేసి 40 లక్షల మంది భవన నిర్మాణరంగ కార్మికుల పొట్టగొట్టారు. ఇసుక అక్రమ తవ్వకాలపై జాతీయ హరిత ట్రిబ్యునల్ స్పందించింది. రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై నిగ్గుతేల్చేందుకు ఎన్జిటీ అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ, గనులశాఖ, కాలుష్య నియంత్రణ మండలి ఉన్నతాధికారులతో సంయుక్త కమిటీని ఏర్పాటు చేసింది. ఇసుక తవ్వకాల్లో హెవీ మిషనరీ ఉపయోగించరాదన్న ఎన్జీటీ ఉత్తర్వులను పక్కనపెట్టి గోదావరి, కృష్ణా నదుల్లో డ్రెడ్జర్లు ఉపయోగించి తవ్వకాలు సాగించారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఎన్జీటీ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో 110 ఇసుక రీచ్‌లలో సెమీ మెకనైజ్డ్ ఇసుక తవ్వకాలు నిలిపివేయాలి. కాని రాజ్యాంగబద్ధ సంస్థ ఎన్జీటీ ఆదేశాలు, కోర్టుల ఆదేశాలను ధిక్కరిస్తూ ప్రభుత్వ పెద్దల అండతో ఇసుక మాఫియా చెలరేగిపోతున్న తీరు చూస్తే చట్టాలు, నిబంధనలు వైసీపీ నాయకులకు వర్తించవా అన్న రీతిగా ఉంది.

రాష్ట్రంలో ఇసుక తవ్వకాలకి కాంట్రాక్ట్ జయప్రకాష్ పవర్ వెంచర్స్ ఇచ్చింది. అధికార పార్టీ పెద్దలు యథేచ్ఛగా సాగిస్తున్న ఇసుక దోపిడీకి కారణం జేపీ వెంచర్స్ కాదని, ఆ సంస్థే అధికారికంగా స్టాక్ ఎక్స్చేంజీలకు తెలిపినట్లు సమాచారం. ఇసుక తవ్వేది తాను కాదని, విక్రయించేదీ కూడా తాను కాదని ఆ సంస్థ చెబుతోంది. ఇసుక రేవుల్లో బిల్లులు మాత్రం జేపీ సంస్థ పేరుతో జారీ అవుతున్నాయి. ఈ పని వేరే వాళ్లు సబ్ కంట్రాక్ట్ తీసుకొన్నారని జేపీ సంస్థ చెపుతోంది. అధికారికంగా సబ్ కంట్రాక్ట్ వేరే వాళ్లకు ఇచ్చినప్పుడు బిల్లులు మాత్రం జేపీ పేరుతో ఇవ్వడం ఏమిటి? జేపీ సంస్థ ముసుగులో అధికార పార్టీ నాయకులు ఇసుక బొక్కుతున్నట్లు బట్టబయలైంది. రాష్ట్రంలో ఇసుక పేరుతో జరుగుతున్న దోపిడీ భాగోతాన్ని జేపీ సంస్థ నివేదిక బట్టబయలు చేసింది. మామూలుగా ఇసుక తవ్వకాలు ఒకటి లేదా ఒకటిన్నర మీటర్ లోతుకు తవ్వాల్సి ఉండగా వీళ్ళు భూమిలో 3–4 మీటర్ల లోతువరకు ఇసుక తవ్వుతున్నారు. ఒక్కొక్క లారీలో 35 నుండి 40 టన్నుల వరకు ఇసుక లోడు చేస్తూ.. రోజు కొన్ని లక్షల టన్నుల ఇసుకను బెంగుళూరు హైదరాబాద్ చెన్నె నాగరాలకి వేల లారీలు, ట్రాక్టర్లతో రవాణా చేస్తున్నారు. ఇక వర్షాకాలం వస్తే ముందస్తు అవసరాల కోసం వివిధ జిల్లాలలో లక్షల టన్నుల్లో ఇసుకను స్టాక్ పాయింట్లలో నిల్వ చేశారు. కొండల్ని తలపించేలా కుప్పలు పోసి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయంలో గనులు శాఖ అధికారులు వైసీపీ నేతలకు అండగా నిలిచారు.

రాష్ట్రంలో కొనసాగుతున్న ఇసుక దందాకు సాక్షాత్తు రాష్ట్ర మంత్రులే నేతృత్వం వహిస్తున్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా ఎన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్నా ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో [సెబ్] అటు వైపు కన్నెత్తి చూడదు. ఇసుక ర్యాంపుల్లో వే బ్రిడ్జిలు లేవు. కేవలం అంచనాల మేరకు లోడ్ చేస్తున్నారు. ఇసుక తవ్వకాలు, విక్రయాలు, రవాణాపై గనుల శాఖ ఎస్ఈబీ అధికారులు తనిఖీలకు వెళ్లరు. ఎంత లోతు ఇసుక తవ్వుతున్నా అడిగే నాథుడే లేదు. నాడు 12 వందలకు వచ్చే ట్రాక్టర్ ఇసుక ఇప్పుడు 6 వేలు పెట్టి కొనాల్సివస్తోంది. రాష్ట్రంలో గ్రావెల్, మైనింగ్, మట్టిలను నాలుగున్నరేళ్లుగా యదేచ్ఛగా దోచుకుంటు వస్తున్నారు. హైవే పక్కనే డంప్ లు పెట్టి దోచుకుంటున్నారు. ఎక్కడ ఇసుక ఉంటే అక్కడ ప్రొక్లెనర్ తో ఇసుకను దోచుకుంటున్నారు. వీటన్నింటికి మైనింగ్ ఎండి, కార్పొరేషన్ వీసీ అలాగే జగన్ రెడ్డి సమాధానం చెప్పగలరా? ఇసుక రేవులు, నిల్వ కేంద్రాల్లో డిజిటల్ చెల్లింపులు అంగీకరించడం లేదు. నగదు చెల్లిస్తేనే ఇసుక లోడ్ చేస్తున్నారు. చిన్న కిరాణా షాపుల్లో కూడా ఆన్ లైన్ చెల్లింపులు జరుగుతుంటే రోజు కోట్లలో వ్యాపారం జరిగే ఇసుకకు ఆన్ లైన్ చెల్లింపులకు అనుమతి లేకపోవడం అంటే డైరెక్టు నగదు చెల్లింపులు ఎవరి జేబుల్లోకి వెళుతున్నాయి. ఇసుకను కొల్లగొడుతున్నా, ప్రభుత్వానికి ఆదాయం రాకపోయినా పట్టించుకోవడం లేదు. దీని మూలంగా నదుల భౌగోళిక స్వరూపాలు మారి ఫలితంగా వరదలు, కరువులు సంభవించే ప్రమాదం ఉంది. ఆనకట్టల పునాదుల స్థిరత్వం దెబ్బతిని వాటి ఉనికే ప్రశ్నార్థకం అవుతుంది.

జగన్ ఇసుక అక్రమార్జన కోసం రూ.50 వేల కోట్ల ఆదాయం సంపాదించి 50 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులను ఇబ్బందుల్లో పెడితే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జగన్ ప్రభుత్వంపై మొట్టమొదటి ప్రజా పోరాటం 3 నవంబర్ 2019 నాడు వైజాగ్ నందు ఇసుక కోసం భవన నిర్మాణాల కార్మికుల మద్దతుగా వారికోసం ఒక లాంగ్ మార్చ్ నిర్వహించారు. అది మాకు ఉన్న చిన్న శుద్ధి అని జనసేన వీరమహిళ రియా అన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 18 ఫిబ్రవరి 2024







## బాధితులకు న్యాయం చేయాలని కిషోర్ గునుకుల వినతి

శతఘ్ని న్యూస్: నెల్లూరు, మౌళిక వసతులు సరిగా కల్పించకుండానే నగరం నుంచి ఖాళీ చేయించి అల్లిపురం టిడ్కో ఇళ్లకి తరలించిన కుటుంబాల్లో కరెంటు మీటర్లు నేలపైనే ఉండడం, అవి డోర్స్ తీసి ఉండడంతో మరణించిన చిన్నారి కుటుంబ పరిహారం నిమిత్తం గత సంవత్సరం ఆగస్టు నెలలో కలెక్టర్ కి విన్నవించినప్పటికీ ఇప్పటికీ బాధితులని ప్రభుత్వం ఆదుకోలేదు. ఈ విషయాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మార్వో అందుబాటులో లేకపోవడం డిప్యూటీ ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్ళి బాధితులకు న్యాయం చేయాలని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల కోరడం జరిగింది.

## రామచంద్ర నాయక్ ని ఘనంగా సత్కరించిన ఆర్కేఆర్ సేవా సమితి

శతఘ్ని న్యూస్: కువైట్ లో అయినా ఆంధ్రప్రదేశ్ లోనైనా జనసేన పార్టీకి ఎన్నోసేవా కార్యక్రమాలు చేసిన రామచంద్ర నాయక్ ని ఆర్.కె.ఆర్ సేవా సమితి అధ్యక్షులు అంజన్ కుమార్ అలాగే కార్యవర్గ సభ్యులు కలిసి వశిష్టత జన బంధు అవార్డుతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గల్ఫ్ జాతీయ కన్వీనర్ కాంచన శ్రీకాంత్ మరియు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుదరవల్లి సుధాకర్ నాయుడు విచ్చేసి రామ్ చంద్ర నాయక్ కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంచన శ్రీకాంత్ మరియు కుదరవల్లి సుధాకర్ నాయుడు మాట్లాడుతూ ఆర్ కె ఆర్ సేవా సమితి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ సేవా సమితి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి మరింత ముందుకు సాగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్కేఆర్ సేవా సమితి అధ్యక్షులు పగడాల అంజన్ కుమార్, డాక్టర్ అబ్దుల్ నాజర్, సింగిరి కన్నయ్య, గుంటూరు శంకర్, మర్రి రెడ్డయ్య, చింతల వెంకటేష్, అప్పిన చిరంజీవి, దండు వేణు, కుంచా నాగేష్, రెడ్డయ్య, ఆర్కేఆర్ సేవా సమితి కార్యవర్గం పాల్గొనడం జరిగింది.




## బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే అంతిమ లక్ష్యము




శతఘ్ని న్యూస్: విజయవాడ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలకు, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే అంతిమ లక్ష్యము అని తెలిపిన ప్రముఖ న్యాయవాది జై భీమ్ శ్రీనివాస్ & ప్రముఖ సుప్రీంకోర్టు న్యాయవాది జల్లి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించడం జరిగినది. వారికి మద్దతుగా ర్యాలీలో జనసేన పార్టీ చేనేత విభాగ రాష్ట్ర కార్యదర్శి మరియు న్యాయవాది ఎం. హనుమాన్ పాల్గొనడం జరిగింది.

## పుంగనూరు మండలాధ్యక్షుల సమావేశం



శతఘ్ని న్యూస్: పుంగనూరు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ ల ఆదేశాల మేరకు నియోజకవర్గంలో పార్టీ వర్గ విభేదాలు ఉండకూడదని అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ ఆదేశాల మేరకు శనివారం పుంగనూరు నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ చిన్నా రాయల్, జిల్లా కార్యదర్శి పగడాల రమణ అధ్వర్యంలో పుంగనూరు నియోజకవర్గంలో ఉన్న అన్ని మండల పార్టీ అధ్యక్షులతో శనివారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం ముఖ్య అంశం జనసేన పార్టీ కార్యక్రమాల గురించి తెలుగుదేశం పార్టీతో ఏవిధంగా కార్యక్రమలు చేయాలని ఏకాభిప్రాయంతో అందరి ఆమోదంతో జనసేన పార్టీని పుంగనూరు నియోజకవర్గంలో ఏవిధంగా బలోపేతం చేయాలని అందరు కలిసి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ ప్రోగ్రామ్స్ కన్వీనర్ చైతన్య రాయల్, నియోజవర్గ ఐటీ ఇంచార్జీ దేసాది వికాస్, పుంగనూరు రూరల్ అధ్యక్షులు విరూపాక్ష, టౌన్ అధ్యక్షులు నరేష్ రాయల్, సోమల అధ్యక్షులు భూషణ్ రాయల్, పులిచర్ల అధ్యక్షులు దేపా మోహన్, ప్రధాన కార్యదర్శి హరీ నాయక్, బాలాజీ నాయక్, పట్టణ ఉపాధ్యక్షులు నందు, కార్యదర్శి కేవీ రమణ, సీన తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజనల్ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇంటూరి చంటి



శతఘ్ని న్యూస్: నూజివీడు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీమతి వై.భవాని శంకరిని శనివారం నూజివీడు జనసేన నాయకులు ఇంటూరి చంటి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## పరాకాష్టకు చేరిన జగన్ పిచ్చి..!: అంకె ఈశ్వరయ్య



శతఘ్ని న్యూస్: రాప్తాడులో జరిగే సిద్ధం సభ కోసం ఉమ్మడి అనంతపురం జిల్లాలలో ప్రజాదరణ కరువై పక్కనే ఉన్న కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాల నుండి జన సమీకరణ చేస్తున్నారు. ప్రజాధనాన్ని సభల పేరుతో అడ్డగోలుగా ఖర్చు పెడుతూ రాష్ట్ర ప్రజలపై పెను భారాన్ని నేడుతున్నారు. మీ స్వలాభం కోసం మరోసారి ఆంధ్ర రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేందుకు సిద్ధం సభల ద్వారా ఎన్నికలకు సామాయాప్తమవుతున్నారు. దీనిలో భాగంగా ఇష్టం వచ్చినట్లు పిచ్చి పట్టిన సైకో లాగా రాష్ట్ర రహదారులతో పాటు జాతీయ రహదారులను కూడా దిగ్బంధం చేసి 10 కిలోమీటర్ల దూర ప్రయానాన్ని వంద కిలోమీటర్లు తిరిగి వచ్చేలా రహదారి మళ్లింపుల ద్వారా వాహనదారులు సామాన్య ప్రజానికం తీవ్ర ఇబ్బందులకు గురవుతారు. ఒక కిలోమీటర్ దూరం ప్రయారించాలన్న హెలికాప్టర్ ఉపయోగించే జగన్ రెడ్డికి రోడ్డుపై ప్రయాణించే సామాన్య ప్రజల కష్టాలు తెలుస్తాయా అని అంకె ఈశ్వరయ్య మండిపడ్డారు. జగన్ రెడ్డి అధికారం అడ్డం పెట్టుకుని ఇష్టం వచ్చిన చందంగా పరిపాలన సాగిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో విసిగి పోయిన ప్రజలు జగన్ రెడ్డిని ఇంటికి పంపించడానికి కూడా సంసిద్ధమై ఉన్నారని జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య ఘాటుగా హెచ్చరించడం జరిగింది.

## అగ్ని ప్రమాదబాధితులకు మనోధైర్యాన్నిచ్చిన చిర్రి బాలరాజు

శతఘ్ని న్యూస్: పోలవరం, బుట్టాయిగూడెం మండలం, పాత అలివేరు గ్రామంలో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో కుంజా కన్నయ్య తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇందుకుగాను శనివారం పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి చిర్రి బాలరాజు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వారికి నిత్యావసర సరుకులు, బట్టలు, దుప్పట్లు, బియ్యం కూరగాయలు, 5,000 రూపాయల నగదు అందజేసి జనసేన పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. సచివాలయ సిబ్బందికి ఫోన్ చేసి వారికి నష్టపరిహారం అందజేత గురించి అడగ్గా ప్రభుత్వం ఎలాంటి పరిహారం అందదని చెప్పడంతో పేదలకు అందుబాటులో ఉండని ప్రభుత్వం మనకు అవసరం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గుండుమోగుల సత్యనారాయణ, తీగల గోపి, సింగంశెట్టి మనోహర్, ఏలేటి ఏడుకొండలు, కుప్పల నాగరాజు, మధు, ఏసుబాబు, అన్వార్ కొవ్వాసు వెంకటేష్, సోదెం మహేష్, షకీల్, బాషా తదితరులు పాల్గొన్నారు.

